# నక్షత్రములు జాతకము

పురుష, స్త్రీ, నపుంసక, దేవగణ, మానవగణ,
రాక్షసగణ, క్షిప్ర, దారుణ, స్థిర, చర,
ఉగ్ర, అంధాక్ష, మధ్యాక్ష, సవ్య, అపసవ్య,
మిశ్రమ... ఇలా అనేక నక్షత్ర వివరాలు
27 నక్షత్ర జాతకుల గుణగణాలు...
ఇలా ఎన్నో... మరెన్నో....

నిత్ర పబ్లికేషన్స్



# విషయసూచిక



నక్షత్రాలు ........................................................................ 9
జ్యోతిషం ప్రకారం 27 నక్షత్రాలు ........................................ 10
అభిజిత్ నక్షత్రము ........................................................... 11
అభిజిత్ నక్షత్ర జన్మ వృత్తాంతము........................................ 11
నక్షత్రాల లింగవిభజన ........................................................ 12
నక్షత్రాలు - వరుస క్రమము ................................................. 13
నక్షత్రాలు గణ విభజన ........................................................ 13
వివిధ నక్షత్రాలు ................................................................ 14
ఏ నక్షత్రం ఎందుకు ఉపయోగ పడుతుంది? ........................ 16
నక్షత్రాలు - దేవతలు .......................................................... 18
నక్షత్ర గండాంత దోషం ...................................................... 18
కార్యాలకు అనుకూలమైన శుభ నక్షత్రాలు ........................... 19
సర్వకార్యాలకు శుభప్రదాలైన సర్వసిద్ధి యోగాలు ................. 20
జన్మ నక్షత్రం మరియు నక్షత్ర పాదాన్ని ఎలా లెక్కిస్తారు? ... 21
తొమ్మిది విధాలైన నక్షత్ర శాంతులు ........................................ 22
నక్షత్ర విష ఘటికలు .......................................................... 24
వధూవరులకు పరస్పర వైరము కలిగించు వేధ నక్షత్రములు 25

# నక్షత్రాలు



నక్షత్రమనగా నాశనము లేనిది అని అర్ధము. ఈ నక్షత్రాలు ఆకాశములో దాదాపు లెక్కించ లేనంతగా వున్నాయి. ఈ నక్షత్ర మండలాల గురించిన విస్తార మైన ప్రస్తావన వేదమంత్రాలలో ఉన్నది. జ్యోతిస్సు అంటే నక్షత్రము. దీనికి సంబంధించిన విషయము కాబట్టే జ్యోతిషము అనే పేరు కూడ వచ్చినది. ఆకాశంలో కనిపించే ఈ నక్షత్రాలన్నింటిలోను ముఖ్యముగా రవి మార్గములో మనకు కనిపించే నక్షత్రాల సమూహాలు 27 మాత్రమే. ఈ 27 నక్షత్రాల మార్గములోనే ప్రతి రోజు చంద్రుడి గమనము మనకు కనిపిస్తుంది. అందువల్ల ఆ 27 నక్షత్రాలకు అధికమైన ప్రాధాన్యం పెరిగింది.

ప్రతిరోజు చంద్రుడు ఏ నక్షత్రం నుండి మనకు కనిపిస్తున్నాడో ఆ నక్షత్రాన్ని ఆ రోజు నక్షత్రముగా చెబుతారు. ఆకాశం మొత్తం 360 డిగ్రీలుగా భావిస్తే, ఈ 360 డిగ్రీలను 27 భాగాలుగా చేస్తే ఒక్కో భాగం 13.20 డిగ్రీలు అవుతుంది. ఒక్కో నక్షత్రాన్ని తిరిగి నాలుగు భాగాలు చేస్తే 108 భాగాలవుతుంది. ఒక్కో భాగము అంటే ఒక నక్షత్ర పాదము 3.20 డిగ్రీలు. ఒక నక్షత్రానికి 13.20 డిగ్రీలు. ఒక రాశికి 30 డిగ్రీలు. 12 రాశులకు 360 డిగ్రీలు.




రాక్షసగణ నక్షత్ర జాతకులు తామస గుణ లక్షణాలు కలిగి ఉంటారు. అసూయ ద్వేషాలు కలిగి ఉంటారు. కఠినంగా మాట్లాడతారు. మిక్కిలి స్వార్ధపరులు.

వధూవరులిద్దరిది ఒకే గణమైతే వారిద్దరి మధ్య సహకారం, ప్రేమా నురాగాలు ఉంటాయి. వధువుది మనుష్య గణమై వరునిది రాక్షస గణమైతే వారిద్దరిమధ్య బొత్తిగా అవగాహన లేకపోవటం, ఆమెకు విలువ ఇవ్వక తన ఇష్టానుసారం ప్రవర్తిస్తాడని, వధువుది దైవగుణం వరునిది రాక్షస గణం అయితే సంసారంలో అసంతృప్తి ఎక్కువగా ఉంటుందని, భార్యా భర్తల మధ్య పొందిక సరిగా కుదరదు అని అంటారు.

## వివిధ నక్షత్రాలు

1. క్షిప్ర నక్షత్రములు :- అశ్వని, హస్త, పుష్యమి
2. దారుణ నక్షత్రములు :- మూల, ఆరుద్ర, జ్యేష్ట, ఆశ్రేష
3. మృదు నక్షత్రములు :- చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ
4. స్థిర నక్షత్రములు :- రోహిణి, ఉత్తరాషాడ, ఉత్తరా బాద్ర
5. చర నక్షత్రములు :- స్వాతి, పునర్వసు, శ్రవణము, ధనిష్ట, శతతార
6. ఉగ్ర నక్షత్రములు :- భరణి, మఖ, పుబ్బ, పూర్వాషాడ, పూర్వాభాద్ర

**అంధాక్ష నక్షత్రాలు :** రోహిణి, పుష్యమి, ఉత్తర, విశాఖ, పూర్వాషాఢ, ధనిష్ట, రేవతి – ఈ నక్షత్రాలలో పోయిన వస్తువు (ఇంటి నుండి వెళ్ళి పోయిన వ్యక్తి) తూర్పు దిశలో ఉండే అవకాశం, దొరికే అవకాశం ఉంది.

**మధ్యాక్ష నక్షత్రాలు :** భరణి, మఘ, చిత్త, జ్యేష్ట, అభిజిత్, పూర్వాభాద్ర ఈ నక్షత్రాలలో పోయిన వస్తువు (ఇంటినుండి వెళ్ళిన వ్యక్తి) దక్షిణ దిక్కున ఉండే అవకాశం ఉంది. అతి ప్రయత్నంతో దొరికే అవకాశం ఉంది.

**సులోచన నక్షత్రాలు :** కృత్తిక, పునర్వసు, పుబ్బ, స్వాతి, మూల, శ్రవణం, ఉత్తరాభాద్ర ఈ నక్షత్రాలలో పోయిన వస్తువులు (ఇంటి నుండి వెళ్ళిపోయిన వ్యక్తి) ఉత్తర దిక్కుకు పోతుంది. ఎక్కడ ఉన్నదీ తెలిసే అవకాశం లేదు. తిరిగి దొరికే అవకాశం లేదు.

**షడ్జన్మ నక్షత్రాలు :** జన్మ నక్షత్రం, జన్మ నక్షత్రం నుండి 10–కర్మ నక్షత్రం, 16–సంఘాత నక్షత్రం, 18–సముదాయ నక్షత్రం, 23– వినాశ నక్షత్రం, 25–మానస నక్షత్రాదులు సకల శుభ కర్మలకు విడువదగినవి.

**సవ్య నక్షత్రములు (15) :** అశ్విని, భరణి, కృత్తిక, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, హస్త, చిత్త, స్వాతి, మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి.

**అపసవ్య నక్షత్రములు (12) :** రోహిణి, మృగశిర, ఆరుద్ర, మఖ, పుబ్బ, ఉత్తర, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, శ్రవణం, ధనిష్ఠ, శతభిష

**ధర్మ నక్షత్రాలు :** అశ్వని, పుష్యమి, ఆశ్లేష, విశాఖ, అనురాధ, ధనిష్ఠ, శతభిషం.

**అర్థ నక్షత్రాలు :** భరణి, పునర్వసు, మఖ, స్వాతి, జ్యేష్ఠ, శ్రవణం, పూర్వాభాద్ర

**కామ నక్షత్రాలు :** కృత్తిక, ఆరుద్ర, పుబ్బ, చిత్త, మూల, అభిజిత్, ఉత్తరాభాద్ర.

**మోక్ష నక్షత్రాలు :** రోహిణి, మృగశిర, ఉత్తర, హస్త, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, రేవతి నక్షత్రాలు.



## నక్షత్రాలు - దేవతలు

అశ్వని – అశ్వని దేవతలు, భరణి – యముడు, కృత్తిక – అగ్ని, రోహిణి – బ్రహ్మ, మృగశిర – చంద్రుడు, ఆరుద్ర – శివుడు, పునర్వసు – అదితి, పుష్యమి – గురుడు, అశ్లేష – సర్పములు, మఖ – పితృదేవతలు, పుబ్బ – బృగుడు, ఉత్తర – అర్యముడు, హస్త – సూర్యుడు, చిత్త – ఇంద్రుడు, స్వాతి – వాయుదేముడు, విశాఖ – ఇంద్రాగ్నులు, అనూరాధ – మిత్రులు, జ్యేష్ట – దేవేంద్రుడు, మూల – రాక్షసుడు, పూర్వాషాడ – ఉదకములు, ఉత్తరాషాడ – విశ్వేదేవతలు, శ్రవణం – విష్ణువు, ధనిష్ట – వసువులు, శతభిషం – వరుణుడు, పూర్వ భాద్ర – అజచరణుడు, ఉత్తరా భాద్ర – ఆహిర్బుద్నుడు, రేవతి – పూషుడు.

## నక్షత్ర గండాంత దోషం

ఆశ్లేష చివరి 4 ఘడియలు, మఖ మొదటి నాలుగు ఘడియలు; జ్యేష్ట చివరి 4 ఘడియలు, మూల మొదటి 4 ఘడియలు; రేవతి చివరి 4 ఘడియలు, అశ్విని మొదటి 4 ఘడియలు మొత్తం ఈ మూడు నక్షత్ర కాలంలో 8 ఘడియల కాలం నక్షత్ర గండాంతములు. అభిజిన్ముహూర్తంలో తిథి, లగ్న, నక్షత్ర గండాంత దోషాలు మూడు పరిహారమవుతాయి.

# వధూవరులకు పరస్పర వైరము కలిగించు వేధ నక్షత్రములు



అశ్వని - జ్యేష్ఠలకు,
భరణి - అనూరాధలకు,
కృత్తిక - విశాఖలకు,
రోహిణి - స్వాతులకు,
ఆర్ద్రా - శ్రవణములకు,
పునర్వసు - ఉత్తరాషాఢలకు,
పుష్యమి - పూర్వాషాఢలకు,
ఆశ్రేష - మూలలలకు,
మఘా - రేవతులకు,
పూర్వఫల్గుని - ఉత్తరాభాద్రలకు,
ఉత్తరఫల్గుని - పూర్వాభాద్రలకు,
హస్త - శతభిష తారలకు



పరస్పర వేధ కలిగి యుండును. కావున ఈ నక్షత్రముల జంటలో ఒక జంట దంపతుల జన్మనక్షత్రములై ఉన్నచో దంపతులకు కలహ కరమగును అని నమ్మకము. ద్విపాద నక్షత్రములగు చిత్రా-మృగశిర-ధనిష్ఠలును పరస్పరవైరము కలవై ఉండును.





## నక్షత్రాలు అవయవముల విభజన

జాతక చక్రంలో ఆయా నక్షత్రాలలో పాప గ్రహాలు ఉన్న, గ్రహాలు ఆయా నక్షత్రాలలో శుభత్వాన్ని కోల్పోయి, పాపగ్రహ వీక్షణ కలిగి పాప క్షేత్రాలలో ఉన్నప్పుడు ఆయా నక్షత్రాలకు సంబందించిన అవయవ ములకు చెందిన వ్యాధులు కలిగే అవకాశం ఉంది. నయం అయ్యే వ్యాధులు షష్టమ భావం ద్వారాను, నయం కాని వ్యాధులు అష్టమ భావం ద్వారాను, పంచమ భావానికి షష్టమ భావానికి సంబంధం ఉంటే వ్యాధి తొందరగా నయం అవుతుంది. అష్టమ భావానికి షష్టమ భావానికి సంబందం ఉంటే వ్యాధి తొందరగా నయం కాదు.

### 1) మేషరాశి : తల,మెదడు

**అశ్విని నక్షత్రం 4 పాదాలు:** తల,తలలోని పెద్ద మెదడులోని వెనుక భాగము.

**భరణి నక్షత్రం 4 పాదాలు:** తల,తలలోని పెద్ద మెదడులోని ముందు భాగము.

**కృత్తిక 1 వ పాదం:** మెదడు, మెదడులోని రక్త నాళాలు కళ్ళు విశేషించి కుడి కన్ను, దృష్టి.

**ధనిష్ట:** /గూ, /గే,

**శతభిషం:** / గో, /సా,/ సీ, /సూ

**పూర్వాభద్ర:** / సే, /సో,/ దా

ఈ మూడింటికి కుంభ రాశి.

**పూర్వాభాద్ర:** /దీ,

**ఉత్తరాబాద్ర:** ధు/శ్చం/చా/ధా

**రేవతి:** /దే,/దో, /చా, /చీ

ఈ మూడింటికి మీన రాశి.

## ఇందులో లేని అక్షరాలతో మొదలయ్యే పేర్లకు :

కృష్ణుడు – మృగశిర 3వ పాదం – మిథునరాశి;

ద్రోణ : స్వాతి 1వ పాదం – తులారాశి;

ద్రౌపది – స్వాతి 3వ పాదం – తులారాశి ;

బ్రహ్మ – చిత్త 3వ పాదం – తులారాశి;

ప్రభాకర – చిత్త 4వ పాదం – తులారాశి;

శ్రీధర – చిత్త 4వ పాదం – తులారాశి;

క్షేత్రపాల – హస్త 2వ పాదం – కన్యారాశి;

భీమ – మూల 3వ పాదం – ధనస్సు రాశి;

భైరవ – పూ.షా. 3వ పాదం – ధనస్సు రాశి.





# తారాబలం

ప్రతి వ్యక్తీ పుట్టినప్పుడు ఏదో ఒక నక్షత్రంలో ఉంటాడు. అది ఆ వ్యక్తి జన్మ నక్షత్రం అవుతుంది. ఏ పని చేయాలన్నా ఆ నక్షత్రాన్ని ఆధారం చేసుకునే తారాబలం చూసుకోవాలి. దీనినే నిత్యగోచారం అని కూడా అంటారు.

తమ జన్మ నక్షత్రం నుండి ఆ రోజు నక్షత్రం వరకు లెక్కించి దానిని 9 చేత భాగించాలి. శేషం వేరు వేరు తారలుగా లెక్కించి ఫలిత నిరూపణ చేయాలి. అవి శేషం 1 వస్తే జన్మతార, శేషం 2 వస్తే సంపత్ తార, శేషం 3 వస్తే విపత్తార, శేషం 4 వస్తే క్షేమ తార, శేషం 5 వస్తే ప్రత్యక్తార, శేషం 6 వస్తే సాధనతార, శేషం 7 వస్తే నైధన తార, శేషం 8 వస్తే మిత్ర తార, శేషం 9 వస్తే పరమ మిత్ర తారలు అవుతాయి. వీనిలో 2వతార, 4వ తార, 6వ తార, 8వతార, 9వ తార శేషం వస్తే శ్రేష్ఠంగా చెపుతారు.

ఉదాహరణకు ఒక రోజును తీసుకుంటే ఆ రోజు హస్త నక్షత్రం అనుకుందాం. ఇదే నక్షత్రం జన్మ నక్షత్రంగా ఉన్న వారికి హస్త నక్షత్రం

# జన్మ నక్షత్రమున చేయదగిన కార్యములు

జన్మ నక్షత్రమున అన్న ప్రాశనము, అక్షరాభ్యాసము, చౌళము, ఉపనయనము, నిషేకము, వ్యవసాయము, భూసంపాదన, మొదలగునవి శుభము. స్త్రీకి జన్మనక్షత్రమున వివాహము చేయుట మంచిది. పురుషులకు జన్మ నక్షత్రమున ఉపనయనము మంచిది.

**వారశూలలు :** శని సోమ వారములు తూర్పునకు, దక్షణమునకు గురు వారము, పడమరకు ఆది శుక్రవారము, ఉత్తరమునకు బుధ మంగళ వారములు వారశూలలు. ఆ వారములలో ఆదిక్కునకు ప్రయాణము చేయరాదు అని అంటారు.

**తిథి శూలలు :** తూర్పునకు– పాడ్యమి, నవమి, తిథులలోను, ఉత్తరము నకు, విదియ, దశమి యందును; ఆగ్నేయమునకు, తదియ ఏకాదశి యందును; నైరుతి దిక్కునకు చవితి ద్వాదశి తిథులయందును; దక్షిణమునకు పంచమి త్రయోదశి యందును; పడమరకు, షష్టి, చతుర్దశి యందును; వాయువ్యమునకు, సప్తమి, పున్నమి యందును; ఈశాన్యము నకు, అష్టమీ, అమావాస్యలయందును ప్రయాణము చేయరాదు అని అంటారు.

**యాత్రా (ప్రయాణ) విషయములు :** పాడ్యమి యందు కార్య నాశనము, విదియ ధన లాభము, తదియ యందు శుభము, చవితి యందు సంకటము, పంచమినాడు, శుభము, షష్టి కలహము, సప్తమి ధనలాభము, అష్టమి కార్యనాశనము, నవమి విచారము, దశమి శుభము, ఏకాదశి కార్యజయము, ద్వాదశి కార్యనాశనము, త్రయోదశి శుభము, చతుర్దశి మరణము, పున్నమి అమావాస్యలలో కార్యనాశనము జరుగును అని నమ్మకము. ఈవిషయములు గమనించి చక్కగా వివేచించి ప్రయాణము చేయవలెను.

# నక్షత్రాలు - శాంతులు

ప్రతి నక్షత్రంలో పుట్టిన జాతకుడు కొన్ని దానాలు చేయడం వలన ఆ జాతకుడి భవిష్యత్తు ఆనందకరంగా ఉంటుంది అని అంటారు. అలాగే నక్షత్ర శాంతికి హోమాలు, జపాలు చేయించుకోవలసి ఉంటుంది. అవి చాలా వ్యయ ప్రయాసలతో కూడుకొని ఉంటాయి. అలా చేయించుకోలేని వారి కోసం తంత్ర శాస్త్రం ప్రకారం ఈ పరిష్కారాలు చెప్పటం జరిగింది.

**అశ్వని :** వాయువ్యంలో గుఱ్ఱపు బొమ్మ లోహంతో చేసినది పెట్టాలి.

**భరణి :** ఏ పప్పుతో అయినా పంచదార వేసి "పూర్ణం" తయారు చేసి లక్ష్మీ దేవికి నైవేద్యం పెట్టి తినాలి. భార్యకు తినిపించాలి.

**కృత్తిక :** తెల్లని పువ్వులు దేవాలయంలో దానంగా ఇవ్వాలి. వేదజ్ఞుల ఆశీర్వాదం తీసుకోవాలి. కుల పురోహితుడి ఆశీర్వాదం తీసుకోవాలి.

**రోహిణి :** ఆవులకు ఆహారం తినిపించాలి. తెల్లటి ఎద్దును శివాలయంలో పుజించాలి. దానికి ఆహరం తినిపించాలి.

**మృగశిర :** అమ్మ వారికి యాలుకులతో పుజ చేయించాలి. అమ్మ వారి ఆలయంలో ఎర్రని గావంచాలు దానం చేయాలి, పళ్ళు ఆలయంలో దానం చేయాలి, సంగీతజ్ఞుల ఆశీర్వాదం తీసుకోవాలి, పోస్ట్‌మాన్‌కు బట్టలు పెట్టాలి.

**ఆర్ద్ర :** జంతువధ నిరోధానికి తోడ్పడాలి. రెండు పప్పు దినుసులు కలిసి ఆహారంగా ఉపయోగించండి. దొంగలని పట్టించాలి లేదా పట్టు కోవడానికి సహాయపడటం వంటి పనులు చేయాలి.

**పునర్వసు :** మేలి రకం బియ్యం మీ ఊరిలోగాని దగ్గరలో గాని పడమర దిశగా ఉన్న శివాలయంలో దానంగా ఇవ్వాలి.


# నక్షత్రం - అధిపతులు

| నామం | 1 పాదం | 2 పాదం | 3 పాదం | 4 పాదం |
|---|---|---|---|---|
| అశ్విని | కుజుడు | శుక్రుడు | బుధుడు | చంద్రుడు |
| భరణి | రవి | బుధుడు | శుక్రుడు | కుజుడు |
| కృత్రిక | గురువు | శని | శని | గురువు |
| రోహిణి | కుజుడు | శుక్రుడు | బుధుడు | చంద్రుడు |
| మృగశిర | రవి | బుధుడు | శుక్రుడు | కుజుడు |
| ఆరుద్ర | గురువు | శని | శని | గురువు |
| పునర్వసు | కుజుడు | శుక్రుడు | బుధుడు | చంద్రుడు |
| పుష్యమి | రవి | బుధుడు | శుక్రుడు | కుజుడు |
| ఆశ్లేష | గురువు | శని | శని | గురువు |
| మఖ | కుజుడు | శుక్రుడు | బుధుడు | చంద్రుడు |
| పూర్వఫల్గుణి | రవి | బుధుడు | శుక్రుడు | కుజుడు |
| ఉత్తరఫల్గుణి | గురువు | శని | శని | గురువు |
| హస్త | కుజుడు | శుక్రుడు | బుధుడు | చంద్రుడు |
| చిత్త | రవి | బుధుడు | శుక్రుడు | కుజుడు |
| స్వాతి | గురువు | శని | శని | గురువు |
| విశాఖ | కుజుడు | శుక్రుడు | బుధుడు | చంద్రుడు |
| అనూరాధ | రవి | బుధుడు | శుక్రుడు | కుజుడు |
| జ్యేష్ఠ | గురువు | శని | శని | గురువు |
| మూల | కుజుడు | శుక్రుడు | బుధుడు | చంద్రుడు |


## కృత్తిక :

॥ ఓం ॥

అగ్నిర్నః' పాతు కృత్తి'కాః ।
నక్ష'త్రం దేవమి'ఇంద్రియమ్ ।
ఇదమా'సాం విచక్షణమ్ ।
హవిరాసం జు'హోతన ।
యస్య భాంతి' రశ్మయో యస్య'కేతవః' ।
యస్యేమా విశ్వా భువ'నాని సర్వా'' ।
స కృత్తి'కాభిరభిసంవసా'నః ।
అగ్నిర్నో' దేవస్సు'వితే ద'ధాతు ॥



## రోహిణి :




॥ ఓం ॥

ప్రజాప'తే రోహిణీవే'తు పత్నీ'' ।
సా నో' య్జస్య' సువితే ద'ధాతు ।
రోహిణీదేవ్యుద'గాత్పురస్తా''త్ ।
ప్రజాప'తిగ్మ్ హవిషా' వర్ధయ'ంతీ ।
విశ్వరూ'పా బృహతీ చిత్రభా'నుః ।
యథా జీవే'మ శరదస్సవీ'రాః ।
విశ్వా' రూపాణి' ప్రతిమోద'మానా ।
ప్రియా దేవానాముప'యాతు యజ్ఞమ్ ॥

## మృగశిర :

॥ ఓం ॥

సోమో రాజా' మృగశీర్షేణ ఆగన్న్' ।
శివం నక్ష'త్రం ప్రియమ'స్య ధామ' ।

# 1. అశ్వని నక్షత్రము




## అశ్వని నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | అశ్వని |
| అధిపతి | కేతువు |
| గణము | దేవ |
| జాతి | పురుష |
| వృక్షం | అడ్డరస |
| జంతువు | గుర్రం |
| నాడి | ఆది |
| పక్షి | గరుడ |
| అధిదేవత | అశ్వినీదేవతలు |
| రాశి | మేషం |

# అశ్వని నక్షత్ర జాతకుల గుణగణాలు



అశ్వత్థామ ఈ అశ్వని నక్షత్రం నందు జననం పొందినాడని ప్రతీతి. అశ్వని ప్రథమ పాదంలో జననం పితృగండం. ఇది 3 మాసములు ఉంటుంది. సువర్ణ దానం మంచిది. రెవత్యేశివని యేర్మధ్యే పితృగాండా: ప్రకీర్తితా: కావున అశ్వని ప్రథమ పాదంలో పుడితే యథావిధిగా హోమ శాంతి చేయాలి. ఏ పాదంలో జననం కలిగినా ఎక్కువ ఆయుర్ధాయం కలవారు వీరు.

ఏకాగ్రత నక్షత్రములో మొదటిదైన అశ్వని నక్షత్రంలో పుట్టిన జాతకులు స్వశక్తితో అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానాన్ని సొంతం చేసుకుంటారని జ్యోతిష్య నిపుణులు అంటున్నారు. అశ్వనీ నక్షత్ర అధిదేవత అశ్వినీ దేవతలు. వీరు సూర్య భగవానునికి మరియు ఇతని భార్య సంజ్ఞ దేవికి పుట్టిన వారు అశ్వని దేవతలు. ఈ నక్షత్రం సన్య నక్షత్రంగా క్షిపు తారగా పురుష లక్షణంగా వుంది. దీనికి అధిష్టాన దేవత కేతువు. ఈ నక్షత్రంలో జన్మించినవారు శివుడి అర్చన చేసి వైడూర్యాన్ని ధరించాలి.

# అశ్వని నక్షత్ర జాతకులు పెంచవలసిన వృక్షములు



అశ్వని నక్షత్రం వారు విషముష్టి లేదా జీడిమామిడిని పెంచడం, పూజించడం వలన జననేంద్రియాల, మరియు చర్మ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ చెట్లని పెంచి పూజించడం ద్వారా సంతాన అభివృద్ధి కలుగుతుంది. అలాగే, అన్ని విషయాలలోనూ సూటగా వ్యవహరించడం, సమయాన్ని వృధా చేయకుండా అన్ని పనులను సమర్ధ వంతంగా నిర్వహించడం కొరకు చక్కగా ఉపయోగపడుతుంది.

# అశ్వినీ నక్షత్ర జాతకులకు తారాఫలాలు

| తార నామం | తారలు | ఫలం |
|---|---|---|
| జన్మ తార | అశ్వని, మఖ, మూల | శరీరశ్రమ |
| సంపత్తార | భరణి, పూర్వఫల్గుణి, పూర్వాషాఢ | ధన లాభం |
| విపత్తార | కృత్తిక, ఉత్తరఫల్గుణి, ఉత్తరాషాఢ | కార్యహాని |
| క్షేమత్తార | రోహిణి, హస్త, శ్రవణం | క్షేమం |
| ప్రత్యక్ తార | మృగశిర, చిత్త, ధనిష్ట | ప్రయత్న భంగం |
| సాధన తార | ఆరుద్ర, స్వాతి, శతభిష | కార్య సిద్ధి, శుభం |
| నైత్య తార | పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర | బంధనం |
| మిత్ర తార | పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర | సుఖం |
| అతిమిత్ర తార | ఆశ్లేష, జ్యేష్ట, రేవతి | సుఖం, లాభం |

# 2. భరణి నక్షత్రము



## భరణి నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | భరణి |
| అధిపతి | శుక్రుడు |
| గణము | మానవ |
| జాతి | స్త్రీ |
| వృక్షం | దేవదారు |
| జంతువు | ఏనుగు |
| నాడి | మధ్య |
| పక్షి | కాకి |
| అధిదేవత | యముడు |
| రాశి | మేషం |

# 3 కృత్తిక నక్షత్రము



## కృత్తిక నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | కృత్తిక |
| అధిపతి | సూర్యుడు |
| గణము | రాక్షస |
| జాతి | పురుష |
| వృక్షం | బెదంబర |
| జంతువు | మేక |
| నాడి | అంత్య |
| పక్షి | నెమలి |
| అధిదేవత | సూర్యుడు |
| రాశి | 1 పాదం మేషం 2,3,4 పాదాలు వృషభం |




# కృత్తికా నక్షత్ర జాతకుల గుణగణాలు

అశ్వన్యాది నక్షత్రములలో కృత్తికా నక్షత్రము మూడవది. కృత్తికా నక్షత్రం శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి జన్మ నక్షత్రంగా పేరొందినది. (అందుకే మంగళవారం షష్టి తిథి కృత్తిక నక్షత్రం వస్తే స్వామికి విశేష పూజలు కూడా ఆలయాల్లో నిర్వహిస్తారు). ద్రావిడ దేశమునందు సుప్రిద్ధముగా ఇది అగ్ని దేవలూకమైన నక్షత్రంబని యధావిధిగా శాంతి జరుపుచున్నారు. ఉత్తర కాలామృతమున సామాన్య దోషంగా వ్రాయబడినది. కొందరు కృత్తికకు జననశాంతి జరుపుట లేదు.

అంబ, దుల, నితల్ని, అభ్రయంతి, మేఘయంతి, వర్షయంతి, చపుణీక అనుఏడు నక్షత్రముల సమూహం కృత్తికా నక్షత్రం. అధిదేవత అగ్ని, పాలకుడు ప్రజాపతి, ఉత్పాదకుడు ధాత. కృత్తికా నక్షత్రంలో సోముడు, ప్రజాపతి, సోముడు, అగ్ని దేవతల కాంతులు ఉన్నాయి.

ఒకప్పుడు అగ్నిదేవుఁడు సప్తఋషుల భార్యలను చూచి మోహింపగా అతని భార్య అగు స్వాహాదేవి, తన భర్త ఆ ఋషి భార్యలచేత శపింప బడును అని భయపడి వసిష్ఠుని భార్య అయిన అరుంధతి తప్ప తక్కిన

# 4. రోహిణి నక్షత్రము



## రోహిణి నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | రోహిణి |
| అధిపతి | చంద్రుడు |
| గణము | మానవ |
| జాతి | స్త్రీ |
| వృక్షం | నేరేడు |
| జంతువు | పాము |
| నాడి | అంత్య |
| పక్షి | గుడ్లగూబ |
| అధిదేవత | బ్రహ్మ |
| రాశి | వృషభం |




# రోహిణి నక్షత్ర జాతకుల గుణగణాలు

రోహిణీ నక్షత్రము నక్షత్రములలో నాలుగవది. రోహిణీ నక్షత్రానికి అధిదేవత బ్రహ్మ, నక్షత్రాధిపతి చంద్రుడు, మానవగణము కనుక ధర్మచింతనతో పాటు లౌక్యమూ ప్రదర్శిస్తారు. అనుకున్నది నయనా భయానా చెప్పి సాధిస్తారు. ఈ నక్షత్ర జాతకులు మానసిక దృఢత్వము కలిగి ఉంటారు. అనుకూలంగా నడుచుకుంటూ ఆధిక్యత సాధిస్తారు. సాహస క్రీడల యందు ఆసక్తులై ప్రావీణ్యత గుర్తింపు సాధిస్తారు. వీరి జీవితములో అడుగడుగునా స్త్రీల ఆధిక్యత, అండదండలు ఉండడము వలన మిశ్రమ ఫలితాలు సంభవిస్తాయి.


వీరి శక్తి సామర్థ్యాలు అదనపు బలాల వలన మంచి ఉద్యోగాలకు ఎంపిక కాగలరు. మాతృవర్గము మీద విశేషమైన అభిమానము కలిగి ఉంటారు. దూరప్రాంతపు చదువు, విదేశీ ఉద్యోగాలయందు రాణిస్తారు. అధునాతన విద్యలయందు రాణిస్తారు. భూసంపద, జల సంపద కలిగి ఉంటారు. త్వరగా కోపము రాదు. చిరునవ్వుతో ఉంటారు. ఎన్ని విమర్శలనైనా ఎదుర్కొని అనుకున్నది సాధిస్తారు. ఎగుమతి, దిగుమతి

ఇక కుజుడు ఈ నక్షత్రమునకు అధిపతి. అలాగే వ్యవసాయ, భూ, ఋణ, యుద్ధ కారకుడు కుజుడు. పగడ ధారణ మంచిది. మంగళ వారం ప్రీతికరమైనది, కందులు, ఎర్రని బట్టలు, రాగి బంగారం, బెల్లం, మేక కుజునికి ప్రీతి. వెండి పాత్రలో ఉసిరిక పప్పు, దేవదారు గంధం, చంద్ర గంధం కలిపి స్నానం చేస్తే కుజుని తాత్కాలిక దృష్టి నుండి ఉపశమనం కలుగును. అంగారక జప శ్లోకం, సుబ్రహ్మణ్య జపం 7 వేల సంఖ్య జపం మంచిది. వీరికి చిత్త, ధనిష్ట, మృగశిర జన్మ తారలు. కుజుడుడికి అధిదేవత సుబ్రహ్మణ్య స్వామి. అలాగే తాంత్రిక దేవత భగళాముఖి అమ్మవారు మహావిద్య రూపిణి. అమ్మవారు అప్పుల బాధలు కోర్టు కేసుల బాధలకి విముక్తి కలిగించగలదు.

## మృగశిరా నక్షత్ర జాతకుల తారా ఫలాలు

| తార నామం | తారలు | ఫలం |
|---|---|---|
| జన్మ తార | మృగశిర, చిత్త, ధనిష్ట | శరీరశ్రమ |
| సంపత్తార | ఆర్ద్ర, స్వాతి, శతభిష | ధన లాభం |
| విపత్తార | పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర | కార్యహాని |
| సంపత్తార | పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర | క్షేమం |
| ప్రత్యక్ తార | ఆశ్లేష, జ్యేష్ట, రేవతి | ప్రయత్న భంగం |
| సాధన తార | అశ్విని, మఖ, మూల | కార్య సిద్ధి, శుభం |
| నైత్య తార | భరణి, పూర్వ ఫల్గుణి, పూర్వాషాఢ | బంధనం |
| మిత్ర తార | కృత్తిక, ఉత్తర ఫల్గుణి, ఉత్తరాషాఢ | సుఖం |
| అతిమిత్ర తార | రోహిణి, హస్త, శ్రవణం | సుఖం, లాభం |

# 6. ఆరుద్ర నక్షత్రము



## ఆరుద్ర నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | ఆరుద్ర |
| అధిపతి | రాహువు |
| గణము | మానవ |
| జాతి | స్త్రీ |
| వృక్షం | రేల |
| జంతువు | శునకము |
| నాడి | ఆదినాడి |
| పక్షి | పింగళ |
| అధిదేవత | రుద్రుడు |
| రాశి | మిధునము |

# 8. పుష్యమి నక్షత్రము



## పుష్యమి నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | పుష్యమి |
| అధిపతి | శని |
| గణము | దేవ |
| జాతి | స్త్రీ |
| వృక్షం | పిప్పలి |
| జంతువు | మేక |
| నాడి | మధ్య |
| పక్షి | నీరుకాకి |
| అధిదేవత | బృహస్పతి |
| రాశి | కర్కాటకం |

# 10. మఖ నక్షత్రము



## మఖ నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | మఖ |
| అధిపతి | కేతువు |
| గణము | రాక్షస |
| జాతి | స్త్రీ |
| వృక్షం | మర్రి |
| జంతువు | మూషికము |
| నాడి | అంత్య |
| పక్షి | పెద్దపక్షి |
| అధిదేవత | పితృ దేవతలు |
| రాశి | సింహం |


# 13. హస్త నక్షత్రము



## హస్త నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | హస్త |
| అధిపతి | చంద్రుడు |
| గణము | దేవ |
| జాతి | పురుష |
| వృక్షం | కుంకుడు |
| జంతువు | మహిషము |
| నాడి | ఆది |
| పక్షి | గద్ద |
| అధిదేవత | సూర్యుడు |
| రాశి | 1, 2 పాదాలు కన్య, 3, 4 పాదాలు తుల |

# 14. చిత్త నక్షత్రము



## చిత్త నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | చిత్త |
| అధిపతి | కుజుడు |
| గణము | రాక్షస |
| జాతి | స్త్రీ |
| వృక్షం | తాటి |
| జంతువు | పులి |
| నాడి | మధ్య |
| పక్షి | గరుడ |
| అధిదేవత | త్వష్ట్ర |
| రాశి | 1,2 పాదాలు కన్య, 3,4 పాదాలు తుల |

# 17. అనూరాధ నక్షత్రము



## అనూరాధ నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | అనూరాధ |
| అధిపతి | శని |
| గణము | దేవ |
| జాతి | పురుష |
| వృక్షం | పొగడ |
| జంతువు | జింక |
| నాడి | మధ్య |
| పక్షి | పింగళ |
| అధిదేవత | సూర్యుడు |
| రాశి | వృశ్చికము |

## అనూరాధ నక్షత్రం నాలుగో పాదము

అనురాధ నక్షత్ర నాల్గవ పాద జాతకులు ఆరంభములో కొన్ని సమస్యలను ఎదుర్కొన్నా తరువాత కాలంలో నిరాటంకముగా విద్యలను అభ్యసిస్తారు. ఉద్యోగ జీవితములో మొదట ఒడిదుడుకులను ఎదుర్కొన్నా తరువాత నిలదొక్కుకుని ముందుకు విజయవంతంగా సాగిపోతారు.

4 సంవత్సరాల తరువాత వచ్చే 17 సంవత్సరాల బుధ దశ కాలం బాగా రాణిస్తుంది. 21 సంవత్సరాల తరువాత వచ్చే 7 సంవత్సరాల కేతుదశ కారణంగా ఉన్నత విద్యాభ్యాసంలో కొన్ని సమ స్యలను ఎదుర్కొంటారు. ప్రయత్న పూర్వకంగా విద్యలో విజయం సాధించ వలసిన అవసరం ఉంది. కేతు దశ అనుకూలిస్తే విదేశీ విద్య, ఉద్యోగ అవకాశాలు అనుకూలిస్తాయి. 28 సంవత్సరాల తరువాత వచ్చే 20 సంవత్సరాల శుక్ర దశ కారణంగా జీవితంలో చక్కని అభివృద్ధి ఉంటుంది. 71 సంవత్సరాల వరకు జీవితం సాఫీగా సాగిపోతుంది.

## అనూరాధ నక్షత్ర జాతకుల విద్య మరియు ఆదాయం

వీరు 17 లేదా 18 సంవత్సరాల వయస్సు నుంచి డబ్బును సంపాదించడం ప్రారంభిస్తారు. అనుకూలమైన రంగాల్లో హిప్నాటిస్ట్, తాంత్రికుడు, జ్యోతిషశాస్త్రం, గూఢచర్యం, ఫోటోగ్రఫీ, సినిమా, సంగీతం మరియు కళలకు సంబంధించిన పని, వ్యాపార నిర్వహణ, కౌన్సిలింగ్, మనస్తత్వం, సైన్స్, న్యూమరాలజీ, గణితశాస్త్రం, పాలనకు సంబంధించిన పని, పారిశ్రామికవేత్త, పర్యాటక శాఖకు సంబంధించిన పనులు వంటివి అనుకూల రంగాలు.



# పూర్వాషాఢ నక్షత్ర జాతకుల గుణగణాలు

నక్షత్రములలో పూర్వాషాఢ నక్షత్రం 20వ నక్షత్రము. ఈనక్షత్రము శాంతి నక్షత్రం. 1,2,4 వ పాదములో జననం (స్వల్ప దోషం) సామాన్య శాంతి చాలు. 3వ పాదంలో పుత్ర జననం తండ్రికి, పుత్రిక జననం తల్లికి దోషము. ఇందుకై హోమ శాంతి, రుద్రాభిషేకం, నక్షత్ర జపం, దానములు చేయవలెను. పగలు ధనుర్లగ్నములో మగ శిశువు జననం తండ్రికి నష్టం, రాత్రి సమయంలో ఐతే శిశువుకు గండం. పూర్వాషాఢ నక్షత్రముకు అధిపతి శుక్రుడు, అధి దేవత గంగ, మనుష్య గణం, జంతువు వానరం, రాశి అధిపతి గురువు. ఈ నక్షత్ర జాతకులు విలాస మంతమైన జీవితాన్ని కోరుకుని సాధిస్తారు. స్త్రీలు జీవితంలో ఉన్నత స్థాయిని చవిచూసి తిరిగి దిగువ స్థాయికి చేరుకుంటారు. పూర్వీ కుల ఆస్తులు హరించుకు పోయి కొంత భాగం మాత్రం మిగులుతుంది. చాకచక్యం, కొంటెతనం వీరి స్వంతం. బాల్యజీవితం సుఖవంతము. వివాహ జీవితం సాధారణం. పుట్టిన ప్రాంతానికి దూరంగా రాణిస్తారు. నాయకత్వ లక్షణాలు ఉంటాయి. జీవితంలో అనుభవాలను చూసి

# 22. శ్రవణ నక్షత్రము



## శ్రవణ నక్షత్రము కొన్ని వివరణలు


| | |
|---|---|
| నక్షత్రం | శ్రవణ |
| అధిపతి | చంద్రుడు |
| గణము | దేవ |
| జాతి | స్త్రీ |
| వృక్షం | జిల్లేడు |
| జంతువు | వానరము |
| నాడి | అంత్య |
| పక్షి | పింగళ |
| అధిదేవత | మహావిష్ణువు |
| రాశి | మకరము |



# శ్రవణా నక్షత్ర జాతకుల గుణగణాలు

నక్షత్రములలో శ్రవణా నక్షత్రం 22వది. ఇది శ్రీ మహా విష్ణువు మరియు శ్రీలక్ష్మి యొక్క జన్మ నక్షత్రంగా పేరొందినది. ఇది దోషరహిత నక్షత్రం. శ్రవణానక్షత్ర అధిపతి చంద్రుడు. అధిదేవత మహా విష్ణువు, గణము దేవగణము, రాశ్యాధిపతి శని, జంతువు వానరం. ఈ నక్షత్ర జాతకులు మితభాషులు. కోపతాపాలు, మొండి వైఖరి, అల్లరితనం ఉన్నా వీరు ధర్మం తప్పక జీవితం సాగిస్తారు. వీరు చక్కని తీర్పులు చెప్పగలరు. వీరి అంతర్గత ఆలోచన, మేధస్సు ఎవరికి అర్ధం కాదు. ఓర్పు ఉంటుంది కాని దానికి హద్దులు ఉంటాయి. ఎవరికి ఎటువంటి మర్యాద ఇవ్వాలో ఎవరిని ఎక్కడ ఉంచాలో వీరిని చూసి నేర్చుకోవాలి. ఆభరణాలు, స్థిరాస్థులు, వస్తువులు స్థిరాస్థులుగా లభించిన దాని కంటే స్వార్జితము ఎక్కువగా ఉంటుంది. మనోధైర్యంతో సాహస నిర్ణయాలు తీసుకుంటారు. విజయం సాధించి అఖండమైన ఖ్యాతి గడిస్తారు. చనువుగా మాట్లాడే స్వభావం ఉన్నా ఎవరిని నెత్తికి ఎక్కించుకోరు. ఊహ తెలిసిన నాటి నుండి ధనానికి లోటు ఉండదు. అంచెలు అంచెలుగా

# 25. పూర్వాభాద్ర నక్షత్రము



## పూర్వాభాద్ర నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | పూర్వాభాద్ర |
| అధిపతి | గురువు |
| గణము | మానవ |
| జాతి | పురుష |
| వృక్షం | మామిడి |
| జంతువు | సింహము |
| నాడి | ఆది |
| పక్షి | మయూరము |
| అధిదేవత | అజైక పాదుడు |
| రాశి | 1,2,3 పాదాలు కుంభం, 4 వ పాదం మీనం |

# 27. రేవతి నక్షత్రము



## రేవతి నక్షత్రము కొన్ని వివరణలు

| | |
|---|---|
| నక్షత్రం | రేవతి |
| అధిపతి | బుధుడు |
| గణము | దేవ |
| జాతి | పురుష |
| వృక్షం | విప్ప |
| జంతువు | ఏనుగు |
| నాడి | అంత్య |
| పక్షి | నెమలి |
| అధిదేవత | పూషణుడు |
| రాశి | మీనం |

వచ్చే 18 సంవత్సరాల రాహు దశ కాలంలో కొన్ని సమస్యలు ఎదుర్కొంటారు. రాహు దశ అనుకూలిస్తే విదేశీ ఉద్యోగావకాశాలు, విదేశీ పర్యటనలు కలిసి వస్తాయి.

## రేవతి నక్షత్రము రెండవ పాదము

వీరు ఆధ్యాత్మిక విశ్వాసం కలిగి ఉంటారు. వీరు శ్రమకు ఓర్చి పని చేయగలరు. వీరికి భూ సంబంధిత, వాయు సంబంధిత ఉద్యోగాలు, వృత్తులు, వ్యాపారాలు అనుకూలిస్తాయి. వీరికి సాంకేతిక విద్య అనుకులిస్తుంది. న్యాయ సంబంధిత విద్య కూడా వీరికి అనుకూలిస్తుంది.

ఈ జాతకులకు 12 సంవత్సరాల వరకు బుధ దశ ఉంటుంది. వీరు మొదటి నుంచి విద్యాలో ప్రతిభ చూపిస్తారు. 12 సంవత్సరాల తరువాత ఏడు సంవత్సరాల కేతు దశ కాలంలోవిద్యలో కొన్ని సమస్యలు ఎదుర్కొంటారు. ప్రయత్నపూర్వకంగా అడ్డంకులను అధిగమించి విజయం సాధించాలి. కేతు దశ అనుకూలిస్తే సమస్యలు ఉండవు. 19 సంవత్సరాల తరువాత వచ్చే 20 సంవత్సరాల శుక్ర దశ కాలంలో విద్యలో అభివృద్ధి



# నక్షత్రములు- అదృష్ట వారాలు, సంఖ్యలు

| నక్షత్రం | అదృష్ట వారాలు | అదృష్ట సంఖ్య |
|---|---|---|
| అశ్వని | ఆది, మంగళ, గురు, శని | 7, 8 |
| భరణి | గురు, ఆది | 6, 9 |
| కృత్తిక | బుధ, శుక్ర, శని | 1, 9, 6 |
| రోహిణి | గురువారం తప్ప తక్కిన అన్నీ | 2, 6 |
| మృగశిర | ఆది, సోమ, బుధ, శుక్ర | 9, 6, 5 |
| ఆరుద్ర | సోమ, శుక్ర | 4, 5 |
| పునర్వసు | ఆది, గురు, శని | 2, 3, 5 |
| పుష్యమి | శుక్రవారం తప్ప అన్నీ | 2, 8 |
| ఆశ్లేష | సోమ, మంగళ, గురు, శని | 2, 5 |
| మఖ | శని, మంగళ | 1, 7 |
| పుబ్బ | ఆది, సోమ, శుక్ర | 1, 6 |
| ఉత్తర | శనివారం తప్ప అన్నీ | 1, 5 |
| హస్త | ఆది, సోమ, మంగళ, బుధ, శుక్ర | 2, 5 |
| చిత్త | ఆది, బుధ | 5, 6, 9 |
| స్వాతి | సోమ, మంగళ, శని | 4, 6 |
| విశాఖ | ఆదివారం తప్ప అన్నీ | 3, 6, 9 |
| అనూరాధ | సోమ, బుధ, గురు, శని | 8, 9 |
| జ్యేష్ఠ | సోమ, గురు | 5, 9 |
| మూల | ఆది, మంగళ, బుధ | 3, 7 |
| పూర్వాషాఢ | సోమవారం తప్ప అన్నీ | 3, 6 |
| ఉత్తరాషాఢ | ఆది, మంగళ, గురు, శుక్ర | 1, 3, 8 |
| శ్రవణం | సోమ, బుధ, గురు | 2, 8 |
| ధనిష్ఠ | మంగళవారం తప్ప అన్నీ | 8, 9 |
| శతభిషం | సోమ, బుధ, శుక్ర, శని | 4, 8 |
| పూర్వాభాద్ర | బుధ, శని | 3, 8 |
| ఉత్తరాభాద్ర | మంగళ, గురు, శుక్ర | 3, 8 |
| రేవతి | బుధవారం తప్ప అన్నీ | 3, 5 |

# జన్మ నక్షత్ర ఆకృతులు

## 1. అశ్వని నక్షత్రము :



(తురగముఖాశ్వినీ త్రీణి – గుర్రం ముఖము ఆకృతిలో మూడు నక్షత్రాలు) అశ్వని నక్షత్ర జాతకులు విషముష్టి లేదా జీడి మామిడిని పెంచాలి, పూజించడం మంచిది. దీని వలన జననేంద్రియాల, చర్మ సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ చెట్లని పెంచి పూజించడం ద్వారా సంతాన అబివృద్ధి కూడా కలుగుతుంది.



## 2. భరణి నక్షత్రము :

(భరణీ యోని త్రీణి – యోని ఆకృతిలో మూడు నక్షత్రాలు) భరణి నక్షత్ర జాతకులు ఉసిరి చెట్టును పెంచాలి, పూజించాలి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ, ఉదర సంబంధిత, పైత్యం, పైల్స్ వంటి బాధల నుంచి ఉపశమనం పొందగలరు. అలాగే వీరికి క్రియేటివిటి ఎక్కువగా ఎక్కువగా ఉన్న వృత్తులను ఎంచుకొని చక్కగా రాణించడానికి ఉపకరిస్తుంది

## 3. కృత్తిక నక్షత్రము:



(కృత్తికా క్షురాష్మట్కం – మంగలి కత్తి ఆకృతిలో ఆరు నక్షత్రాలు) కృత్తిక నక్షత్రము అత్తి / మేడి చెట్టును పెంచాలి, పూజించడం ద్వారా గుండె సంబంధిత సమస్యల నుంచి రక్షింపబడతారు.

విదేశాలలో తిరిగే అవకాశం కొరకు, ఆర్థిక స్థిరత్వం కొరకు, రాజకీయాలలో



రాణించడానికి ఉపయోగపడుతుంది.

## 26. ఉత్తరాభాద్ర నక్షత్రము:

(పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర ద్వే ద్వే ఖట్వం - మంచం ఆకృతిలో రెండు నక్షత్రాలు) ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు వేప చెట్టుని పెంచాలి. పూజించాలి. దీనివల్ల శ్వాసకోశ బాధలు, కాలేయ సంబంధిత బాధల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే విదేశాలలో ఉన్నత విద్యలను అభ్యసించడానికి, ఉన్నత పదవులు, సంతానం వల్ల మంచి పేరు ప్రతిష్ఠలు కొరకు, వైవాహిక జీవితం ఎంతో ఆనందంగా ఉండడం కొరకు ఉపయోగపడుతుంది.

## 27. రేవతి నక్షత్రము:



(రేవతీ మత్స్యాకార త్రయం - చేప ఆకారంలో మూడు నక్షత్రాలు) రేవతి నక్షత్ర జాతకులు విప్ప చెట్టుని పెంచాలి, పూజించాలి. దీనివల్ల థైరాయిడ్ వంటి వ్యాధులు అదుపులో ఉంటాయి. మంచి విజ్ఞానం, వినూత్నమైన వ్యాపారాలలో నైపుణ్యం కొరకు, కీలక పదవులు, సంతాన ప్రేమ , గౌరవం అప్యాయతలు వృద్ధి చెందడానికి, జీవితంలో అందరి సహాయ సహకారాలు లభించడానికి ఉపయోగపడుతుంది.

ఈ నక్షత్ర జాతకులందరికీ ఇవి సాధారణ ఫలితాలు అయినా జాతక చక్రము, సమయము, గ్రహస్థితి మొదలైన అనేక విషయాలను అనుసరించి విశేష మార్పులు ఉంటాయి. నిపుణులైన జ్యోతిష్కులు మాత్రమే మీ జన్మ దినము, తిథి, వారము, నక్షత్రము మొదలైన వాటి సహాయంతో గణించి మీకు సరైన ఫలితములను అందించగలరు. ఈ విషయమును గమనించ ప్రార్థన.